సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 24 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం | 01.05.2025



## 'పది' ఫలితాల్లో ప్రభంజనం

### రాష్ట్రంలో జనగామ జిల్లాకు మూడవ స్థానం

- ఫలించిన 'విజయోస్తు' కార్యక్రమం
- ఉపాధ్యాయులు, విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు



బి.నాగవైష్ణవి 583, కొడకండ్ల



జె.శ్రీజ 581, కొడకండ్ల



అవధూత వీక్షిత 575, జనగామ

**జనగామ, మన చౌరాస్తా :**

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జనగామ జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచి సత్తాను చాటింది. ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, అలాగే కష్ట పడి చదివి జిల్లాకు మంచి పేరు తెచ్చి పెట్టిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అభినందించారు. పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం 'విజయోస్తు' కార్యక్రమంతో పక్కా ప్రణాళికతో ముందుకెళ్లిందని ఈ కలెక్టర్ గుర్తు చేశారు. 98.81 శాతం ఉత్తీర్ణత సాధించడంతో రాష్ట్రం లో జిల్లాకి మూడో స్థానం దక్కిందన్నారు. ఫలితాల్లో బాలికలదే హవా అని, ఉత్తీర్ణతలో బాలురు 98.40 శాతం, బాలికలు 99.20 శాతం సాధించారన్నారు. ఈ ఫలితాలు సాధించేందుకు జిల్లా విద్య శాఖ అధికారులు, ఉపాధ్యాయులు బాగా కృషి చేసారని, ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి పరీక్ష లకు సంబంధించి జారీ చేసే ప్రతీ ఆదేశాన్ని పక్కాగా అమలు చేశారన్నారు. విద్యార్థులకు ఒత్తిడి ఊసే లేకుండా ప్రైవేట్‌కు దీటుగా గట్టి పోటీ ఇచ్చేలా తీర్చిదిద్దామన్నారు. ప్రత్యేక తరగతుల తో పాటు విద్యార్థులు ఏ సబ్జెక్ట్ లో అయితే కాస్త వెనుకబడి ఉంటారో అలాంటి వారి పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఆయా సబ్జెక్ట్ లో వారికి పట్టు వచ్చేలా చూశామన్నారు. సబ్జెక్టులన్నీ రివిజన్‌తోపాటు శిక్షణ, పరీక్షలు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టు వారీగా రివిజన్ చేయించి, వారి సందేహాలను నివృత్తి చేసేలా ఉపాధ్యాయులు ప్రతిక్షణం పరిశీలించారన్నారు. వెనక బడిన విద్యార్థులు సైతం చదువులో రాణించి వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా పక్కా ప్రణాళిక తో విద్యార్థులను సన్నద్ధాం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచే విజయోస్తు కార్యక్రమాన్ని రూపొందించి..విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించామని..తొందరగా సిలబస్ పూర్తి చేసి ప్రత్యేక తరగతులతో వ్యక్తిగత శ్రద్ధ వహించి మార్గదర్శనం చేసి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించామన్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి, స్థాయిల వారీగా విద్యార్థులను సమూహాలుగా విభజించి, రోజువారి లక్ష్యాలతో బోధించేలా ఉపాధ్యాయులకు తగు ఆదేశాలు ఇచ్చామన్నారు.

### కలెక్టర్‌ను కలిసిన విద్యాశాఖ

పదో తరగతి ఫలితాల్లో జిల్లాకు మూడో స్థానం వచ్చినందున జిల్లా విద్య శాఖ అధికారులు బుధవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను కలిసి స్వీట్లు అందించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ విజయోస్తు సంబురాలను మే 2 న నిర్వహించనున్నట్లు కలెక్టర్ వారికి తెలిపారు.

## యాసంగి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి




3 లో

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

General News

# సర్కారు బడుల్లో మెరుగైన ఫలితాలు

## జిల్లా టాపకర్లుగా నిలిచిన గురుకుల విద్యార్థినులు

**కొడకండ్ల, మన చౌరాస్తా :** కొడకండ్ల మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించాయి. మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలల నుంచి 359 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 358 మంది ఉత్తీర్ణులైనారు. మండల కేంద్రంలోని టీజీ ఆర్ఎస్ గురుకుల విద్యార్థులు మరోసారి పదవ తరగతి ఫలితాల్లో సత్తాను చాటి ఆధిపత్యాన్ని చాటుకున్నారు. గురుకుల పాఠశాలలో 64 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 64 మంది ఉత్తీర్ణులైనారు. గురుకులానికి చెందిన నాగ వైష్ణవి 583, శ్రీజ 581, మోక్షజ 579 మార్కులు సాధించి జిల్లా టాపర్స్ గా నిలిచారు. అలాగే గిర్నితండాలోని జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో 74 మంది పరీక్షలు రాయగా 74 మంది ఉత్తీర్ణత సాధించారు. గురుకులంకు చెందిన మన్విత 575, వైష్ణవి 575, లావణ్య 568 మార్కులు సాధించగా 550కి పైగా 16 మంది 500కు పైగా 46 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ స్నేహలత తెలిపారు. కొడకండ్ల ఉన్నత పాఠశాలలో 26 మందికి గాను 26 మంది ఉత్తీర్ణులు కాగా గులాం సాదిక్ 568 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచాడు. ఏడు నూతులలో 31 మందికి 31 మంది, ముంద్రాయి 33 మందికి 33, కస్తూర్బా 40 మందికి 40 మంది ఉత్తీర్ణులైనారు.






# మైనారిటీ గురుకులంలో 100 శాతం ఉత్తీర్ణత






**జనగామ, మన చౌరాస్తా :** పదో తరగతి ఫలితాల్లో జనగామ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించిందని ప్రిన్సిపాల్ కర్రె కుమారస్వామి తెలిపారు. పాఠశాలకు చెందిన ఎండి ఫిరోజ్ 564, కె.హర్షవర్ధన్ 563, జమీల్ 558, టి.వర్షిత్ 552, ఎం.చందు 549 మార్కులు సాధించారు. అలాగే మరో 16 మంది విద్యార్థులకు 500 లకు పైన మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో పాటు పాఠశాల కోఆర్డినేటర్ వై. సంధ్యారాణి, అధ్యాపకులు తానియాత్, రోజా, కవిత, సురేష్, సునీల్ కుమార్, రాజేందర్, పెట్లోజు సోమేశ్వరచారి, సందీప్, శ్రీధర్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ మైనారిటీల విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కార్పొరేట్ హంగులతో విద్యార్థులకు చదువు, వసతులు ఉచితంగా అందిస్తోందన్నారు.




# 'పది' ఫలితాల్లో ఏకశిలా పబ్లిక్ స్కూల్ రికార్డు

**జనగామ, మన చౌరాస్తా**

పదవ తరగతి ఫలితాలలో ఏకశిలా పబ్లిక్ స్కూల్ జనగామ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా మొదటి స్థానంలో నిలిచినారు. ఇంతటి గొప్ప ఫలితాలను సాధించి పాఠశాలను జిల్లా మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థులను వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, సహకరించిన తల్లిదండ్రులను పాఠశాల సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ ఇందిరా అభినందించినారు. విద్యార్థులు వారు సాధించిన మార్కుల వివరాలు ఇలా ఉన్నాయి.

| | | | |
|---|---|---|---|
| 1.వై. శృతి కీర్తన | (585) | 10 వి. దీక్షిత | (575,) |
| 2.వై. లిఖిత | (585) | 11 కే. దీక్షిత | (575) |
| 3.ఏ.యశ్వంత్ | (583) | 12.ఏ. చందన | (575) |
| 4.యం. సహస్ర | (583) | 13.సి హెచ్. రిషికా రెడ్డి | (575) |
| 5.రైజియావల్సియ | (581) | 14.టి. సహస్ర | (574) |
| 6 బి. సాచేత్ | (579) | 15.బి.రాకేష్ | (573) |
| 7.బి. సంజన | (577) | 16.ఆర్ వైష్ణవి | (573) |
| 8.యం.సాయి ప్రణవి | (577) | 17. ఎం ఉషశ్రీ | (571) |
| 9.వి. ఇషాంత్ | (576) | 18. ఎం వరుణ్ | (570) |





# మండల టాపర్లుగా 'తుమ్మ బాల' స్టూడెంట్లు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ముందు వరుసలో నిలిచారు. మండలంలో 413 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 405 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. మండల టాపర్ గా బిషప్ తుమ్మబాల స్కూల్ నుండి స్పందన 555 మార్కులు సాధించింది. రెండవ స్థానంలో జెడ్పిఎస్ఎస్ పడమటి కేశపూర్ విద్యార్థి బి.హర్షవర్ధన్ 548, వాణి స్కూల్ విద్యార్థి వి.సాయి వర్ధన్ 546, మోడల్ స్కూల్ విద్యార్థిని 546 జెడ్ పి ఎస్ ఎస్ కొన్నె విద్యార్థిని బి.సుప్రియ 54, కావ్య 528, ఇటిక్యాలపెల్లి విద్యార్థిని డి .వేదప్రియ 525, రామకృష్ణ విద్యాలయం పి.అక్షయ 510, జెడ్ పి ఎస్ ఎస్ బచ్చన్నపేట బి.వైష్ణవి 481 మార్కులు సాధించి వారి వారి పాఠశాల టాపర్లుగా నిలిచారు. మండలంలో ప్రథమ స్థానం పొందిన స్పందనను తన సొంత గ్రామం బండనాగారం గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. స్పందన తండ్రి రామకృష్ణ తమ కూతురు మండలంలో మొదటి స్థానం ఉండడం తనకు చాలా సంతోషంగా ఉందని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వై. బాల రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



# సత్తా చాటిన 'నారాయణ'

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని నారాయణ హైస్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రభంజనం చాటారు మొత్తం 47 మంది విద్యార్థుల్లో 550 పైగా 11 మంది విద్యార్థులు, 500 పైన 33 మంది విద్యార్థులు, 95 శాతం మార్కులతో ముగ్గురు విద్యార్థులు, 90 శాతం మార్కులు పైగా 19 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను డిజిఎం రిజ్వానా, ప్రిన్సిపాల్ ఫర్హాన, ఆర్ఐ శ్రీనివాసచారి, అకాడమిక్ డీన్ విక్రమ్, ఏవో అన్వర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.





# కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్




**జనగామ, మన చౌరాస్తా :** యాసంగి పంట ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి పౌరసరఫరాల శాఖ కమిషనర్ డివిస్ చౌహాన్ తో కలిసి మంత్రి ఉత్తమ్ ధాన్యం కొనుగోళ్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీరికి రూ.2.289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని, యాసంగి పంట కింద ఇప్పటివరకు కొనుగోలు చేసిన 8.8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించినట్టు తెలిపారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో, అలాగే అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోళ్లు చేయడం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశమన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీల్లేదన్నారు. రైస్ మిల్లులకు కేటాయించే ధాన్యం విలువలో 35 శాతం మాత్రమే బ్యాంకు హామీ అడిగామని, ఏ అంశంలో కూడా మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాల్లో అవసరమైతే ఇంటర్మీడియరీ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియరీ గోదాముల కేటాయింపును జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనల ప్రకారం నడుచుకునేలా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరుతో ఎటువంటి కోతలు లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని సంచులు సరిపడా ఉండాలని సూచించారు. ఈ సమీక్షలో డీసీఎస్ఓ సరస్వతి, డీఎం సీఎస్ హాతిరాం, డీఆర్డీఏ వసంత, డీఏఓ రామారావు నాయక్, డీఎంఓ నరేందర్, డీసీఓ రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల పర్యవేక్షణ

**జనగామ, మన చౌరాస్తా :** ఈ నెల 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ 2025 కు జిల్లాలో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాలను డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని గీతా నగర్ లో గల ఏబీవీ డిగ్రీ కళాశాల, అలాగే పెంబర్తిలోని ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఐఎస్ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో నీట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. తరగతి గదులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపీరాం, జీసీడీఓ గౌసియా బేగం, చీఫ్ సూపరింటెండెంట్లు రవీంద్రనాయక్, అనిత పాల్గొన్నారు.





# బసవేశ్వర బాటలో నడవాలి

జనగామ, మన చౌరాస్తా : జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి కలెక్టర్ రిజ్వాన్ బాషా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న అనేక మూఢాచారాలను పారద్రోలి కుల, మత, వర్ణ రహిత నవ సమాజాన్ని నిర్మించడానికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, డీఎస్సీడీఓ విక్రమ్, వీరశైవ లింగాయత్ కమ్యూనిటీ జిల్లా అధ్యక్షుడు పక్కెర సిద్ధయ్య, కమ్యూనిటీ సభ్యులు, ఇతర సంబంధిత అధికారులు, హెచ్‌డబ్ల్యూఓలు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా బసవేశ్వర జయంతి

**చేర్యాల, మన చౌరాస్తా :** విశ్వగురువు మహాత్మా బసవేశ్వర జయంతిని వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బుధవారం చేర్యాల పట్టణ కేంద్రంలో స్థానికి సాయి బాబా గుడి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజం చేర్యాల మండల అధ్యక్షులు బిజ్జ రాము మాట్లాడుతూ బసవేశ్వరుడు 12వ శతాబ్దానికి చెందిన ప్రముఖ శరణ, ధార్మిక నాయకుడని, లింగాయత్ ధర్మాన్ని స్థాపించి కుల, వర్గ విభేదాలను రూపు మాపడానికి, ప్రజా సమస్యలను బహిరంగన చర్చించుకోవడానికి మొట్ట మొదటగా పార్లమెంట్ విధానాన్ని ప్రవేశ పెట్టిన మహామేధావి అని అన్నారు. కాయకమే కైలాసం అని,కష్టపడి పనిచేసి ఫలితాన్ని,శాంతిని పొందవచ్చునని బోధన చేసిన బసవేశ్వరుని ప్రవచనాలు,సూక్తులు నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు నడిపూడి మఠం భవానయ్య, డివిజన్ కార్యదర్శి కంది ప్రసాద్, మండల కార్యదర్శి నరుల శంకర్, ఉమాపతి, సోమరాజు, మల్లికార్జున్, సోమయ్య, రాజమౌళి, కిరణ్, సిద్ధమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



# 'అగాపే'లో 100 శాతం రిజల్ట్

**జనగామ, మన, చౌరాస్తా :** పది ఫలితాల్లో అగాపే గుడ్ షెఫర్డ్ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల డైరెక్టర్ కెఎం జాన్, కరస్పాండెంట్ జయమణి జాన్ తెలిపారు. పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 16 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో టి.ఆదిత్య 536 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు.



# హాపట్టుచీరలో మీనాక్షి

అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు సంక్రాంతికి వస్తున్నాం సినిమా తర్వాత జోర్ పెంచింది. వరసగా ఫోటో షూట్స్‌తో కుర్రకారును ఆగం చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పట్టు చీరలో, నగలన్నీ అలంకరించుకొని, అందంగా అచ్చం కుందనపు బొమ్మలా తయారైంది. ప్రస్తుతం ఈ ఫొటోలు అందిరినీ తెగ ఆకట్టుకుంటున్నాయి. నటి మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్ప్వాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ వరసగా బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటూ వరస సినిమాలతో దూసుకెళ్తుంది. ఈ చిన్నది అప్ స్టార్స్ అనే హిందీ సినిమాతో నటిగా సిల్వర్ స్క్రీన్‌కు పరిచయమైంది. హిందీ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని, ఇచ్చట వాహనములు నిలపరాదు అనే సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. ఇక ఈ సినిమాలో ఈ బ్యూటీ తన నటనతో, గ్లామర్‌తో మంచి మార్కులు కొట్టేసింది. దీంతో వరసగా ఈ చిన్నదానికి ఆఫర్స్ క్యూ కట్టాయి. దీని తర్వాత వరసగా ఈ అందాల ముద్దుగుమ్మ ఖిలాడీ, హిట్2 , గుంటూరు కారం, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం, మట్కా, మెకానిక్ రాఖీ వంటి సినిమాల్లో నటించి, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంది. ముఖ్యంగా ఈ చిన్నది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ మూవీలో వెంకటేష్ గర్ల్ ఫ్రెండ్‌గా నటించి, తన నటనతో విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకుంది. దీంతో వరసగా హిట్స్ అందుకుంటూ టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అయిపోయింది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది ఎప్పటికప్పుడు తన వరస ఫొటో షూట్‌తో కుర్రకారును మాయ చేస్తుంటుంది. తాజాగా ఈ ముద్దుగ్మ పట్టు చీరలో అందంగా తయారై ఫొటోలకు ఫోజులిచ్చింది. పట్టు చీరలో, ఒంటినిండా నగలు ధరించి అచ్చం మహాలక్ష్మిలా ఉంది. ప్రస్తుతం వీటికి సంబంధించిన ఫొటోలు షేర్ చేయడంతో ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.